జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 15-4-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 646 పేజీలు: 4 వెల : రూ.7

# మృత్యుశకటాలపై.. మౌనముద్ర



* రవాణా శాఖాధికారుల తీరుపై ఆగ్రహం! * చీకటి మాటున 'శ్యామొలి' అక్రమ దందా.. * బస్సుల్లో నిలువు దోపిడీ! * నిబంధనల ఉల్లంఘనలపై ఉక్కుపాదం ఎప్పుడు? * ఇతర రాష్ట్రాల్లో 'నో ఎంట్రీ'.. మన దగ్గర 'ఫ్రీ ఎంట్రీ' * పొరుగు రాష్ట్రాలు వెలివేసిన వాహనాలకే ఇక్కడ పట్టం! * చెక్ పోస్టుల వద్ద 'మామూళ్ల' పర్వం * తనిఖీలు గాలికొదిలేసి ప్రైవేట్ ఆపరేటర్లకు అధికారుల వత్తాసు! * అర్ధరాత్రి వేళ 'మృత్యు' వేగం: గంటకు 120 కిలోమీటర్ల పై చిలుకు వేగంతో ప్రయాణీకుల ప్రాణాలతో జూదం! * బస్సు బాడీల్లో అక్రమ నిర్మాణాలు: లగ్జరీ ముసుగులో నిలువు దోపిడీ.. * ప్రమాదం జరిగితే బయటపడే దారేది?

**విజయవాడ/ అమరావతి, ఏప్రిల్14 (వార్త):** తెలుగు రాష్ట్రాల్లోని ప్రైవేట్ ట్రావెల్స్‌లో వరుస అగ్నిప్రమాదాలు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నా, రవాణా శాఖాధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. సెలవుల సాకుతో తనిఖీలను గాలికొదిలేయడం ప్రైవేటు ఆపరేటర్లకు వరంగా మారుతోంది. 'శ్యామొలి పరివాహన్' వంటి సంస్థలు భద్రతా ప్రమాణాలను తుంగలో తొక్కి రోడ్లపై మృత్యు శకటాలను పరుగులు తీయిస్తున్నా, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై ప్రయాణీకులు మండిపడుతున్నారు. రవాణా నిబంధనల ప్రకారం వోల్వో 9600 శ్రేణి బస్సుల్లో గరిష్టంగా 40 మందికి మాత్రమే అనుమతి ఉంది. కానీ ఈ 'మృత్యు మాఫియా' చట్టంలోని లొసుగులను వాడుకుంటూ, ప్రైవేటు బాడీ బిల్డర్ల సహాయంతో సీట్ల సంఖ్యను 58కి పెంచేసింది. అంటే, ప్రమాదం జరిగితే బయటపడేందుకు దారి కూడా లేనంతగా ప్రయాణీకులను బస్సుల్లో కుక్కుతున్నారు.




విశాఖ ఆనందపురం జంక్షన్ లో ప్రమాదానికి గురైన అనంతరం బస్సు తలుపులకు అట్టలు అంటించిన దృశ్యం Edited 8:52

## అత్యవసర ద్వారాలు ఏవీ?

ప్రమాద సమయంలో సెకన్ల వ్యవధిలో ప్రయాణీకులు బయటకు వచ్చేందుకు అవసరమైన 'ఎమర్జెన్సీ ఎగ్జిట్లు' ఈ బస్సుల్లో కేవలం పేరుకే ఉన్నాయి. కుడి వైపున ఒకే ఒక ద్వారం ఉంచి, మిగిలిన చోట్ల సీట్లు వేయడం వల్ల ప్రమాదం జరిగితే ప్రయాణీకులు సజీవ దహనం కావాల్సిందేనా? అని ఉత్తరాంధ్ర నైట్ సర్వీస్ బస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రశ్నిస్తోంది.

## ఇతర రాష్ట్రాల్లో 'వద్దు'.. మన దగ్గర 'ముద్దు'!

కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు నిబంధనలు పాటించని బస్సులపై కొరడా ఝుళిపించడంతో, ఆ సంస్థలన్నీ తమ మృత్యు శకటాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రూట్లకు మళ్లించాయి. పొరుగు రాష్ట్రాలు తిరస్కరించిన ఈ వాహనాలు మన రోడ్లపై ఎలా తిరుగుతున్నాయో రవాణా శాఖ సమాధానం చెప్పాలి. అక్రమాల్లో 'కీలక' వాహనాలు ఇవే.. అసోసియేషన్ తన ఫిర్యాదులో పేర్కొన్న OB20D2548, OD20F2589, OD18N5897, TN11E4789 వంటి నంబర్ల గల బస్సులు నిత్యం రోడ్లపై హల్చల్ చేస్తున్నా, వాటిని సీజ్ చేయడంలో అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.




## బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట!

ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా అంతర్ రాష్ట్ర సరిహద్దులు దాటుతూ వందల బస్సులు తిరుగుతుంటాయి. కానీ, ఈ సమయంలో తనిఖీలు నామమాత్రంగా ఉండటం, లేదా ముడుపుల మత్తులో అధికారులు కళ్లు మూసుకోవడం అక్రమార్కులకు కొమ్ముకాచినట్లే అవుతోంది. రేపు కార్యాలయాలు తెరిచిన వెంటనే ఈ 'శ్యామొలి' బాగోతంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టకపోతే, ప్రయాణీకుల ప్రాణాలకు ఎవరు గ్యారెంటీ ఇస్తారు?

## అధికారులూ.. మేల్కొనండి!

ప్రమాదం జరిగినప్పుడు సంతాపం ప్రకటించడం కాదు.. ప్రమాదం జరగకముందే అడ్డుకోవడమే రవాణా శాఖ బాధ్యత. అనుమతి లేని 18 అదనపు సీట్లు, గాలి ఆడని గదుల్లాంటి స్లీపర్ బర్త్‌లు.. ఇవన్నీ కళ్లముందే కనిపిస్తున్నా చూడలేకపోతున్నారా? లేక చూడకూడదని నిర్ణయించుకున్నారా?

# అంబేద్కర్.. ఒక మహాశక్తి



* అణగారిన వర్గాల తలరాతను మార్చిన మహనీయుడు
* ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
* అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళి
* అంబేద్కర్ ఆడిటోరియంలో 135వ జయంతి వేడుకలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14 (వార్త):** అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదని, అణగారిన వర్గాల తలరాతను మార్చిన మహాశక్తి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద దళిత కుటుంబం నుంచి వచ్చిన ఆయన, చదువుతోనే ఏదైనా సాధ్యమని నిరూపించారన్నారు. అందుకే ఎన్టీ రామారావు హయాంలో ఎస్సీ, బీసీ వర్గాల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తు చేశారు. మహిళా హక్కుల కోసం అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో రక్షణలు కల్పించారని, దానికి కొనసాగింపుగా త్వరలోనే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని సృష్టించబోతోందని తెలిపారు. జిల్లాలోని సంజీవయ్య పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని, హాస్టల్ పాఠశాలల్లో మౌలిక వసతులు, స్వచ్ఛమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. రాజ్యాంగం మనకు ఎన్ని గొప్ప హక్కులు కల్పించినా, వాటిని అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే ప్రజలకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అనేక హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తోందని ఆయన వివరించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్న కాలంలోనే అంబేద్కర్‌కు 'భారతరత్న' దక్కిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని అన్నారు. జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ.. విద్యతోనే ఆత్మాభిమానం, వ్యక్తి వికాసం సాధ్యమన్నారు. ఎదుట వ్యక్తి ఆలోచనలు గౌరవించి, అటువంటి ఆలోచనలు ఆచరణలో పెట్టి వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ చైర్మన్‌గా ఉన్న కాలంలోనే అంబేద్కర్‌కు 'భారతరత్న' దక్కిందని, ఆయన స్ఫూర్తితోనే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని అన్నారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తిని సమానంగా గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, మున్సిపల్ కమిషనర్ కూర్మారావు, చౌదరి బాబ్జి, రమణ మాదిగ, బొడ్డేపల్లి నరసింహులు మాదారపు వెంకటేష్, దుర్గారావు, మన్మధ, కొవ్వాడ సుశీల, రాయి వేణు, గేదెల రమణమూర్తి, టైక్వాండో శ్రీను, పలువురు నేతలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## జంట హత్యల కేసు నిందితుడు ఆత్మహత్య

**పలాస, ఏప్రిల్ 14 (వార్త):** పలాస మండలం మహాదేవిపురంలో విషాద ఘటన చోటుచేసుకుంది. జంట హత్యల కేసులో నిందితుడైన ముడియా రామారావు (45) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. సోంపేట మండలం పాలవలస, మందస మండలం దున్నవూరులో జరిగిన జంట హత్యల కేసుతో సంబంధం ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. గతంలో రామారావు శ్రీకాకుళం రూరల్ మండలం అంపోలు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన కొద్ది రోజులకే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సమాచారం అందుకున్న పలాస పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కాశీబుగ్గ పోలీసులు చెబుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 3500 సోలార్ యూనిట్లు మంజూరు : మామిడి

**మెళియాపుట్టి, ఏప్రిల్ 14(వార్త):** పాతపట్నం నియోజకవర్గ పరిధిలో 3500 ఉచిత సోలార్ యూనిట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ప్రధానమంత్రి ఎస్సీ, ఎస్టీ సూర్యఘర్ ఉచిత సోలార్ విద్యుత్ పథకాన్ని మెళియాపుట్టిలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఎస్సీ, ఎస్టీ సూర్యఘర్ ఉచిత సోలార్ విద్యుత్ యూనిట్లు జిల్లా పరిధిలో సుమారు 7000 యూనిట్లు మంజూరు కాగా, పాతపట్నం నియోజకవర్గం పరిధిలో 3500 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి దినోత్సవం సందర్భంగా ఎస్సీ,ఎస్టీ సోదరులకు ఉచిత విద్యుత్ అందించడం ఆనందదాయకంగా ఉందని అర్హత ఉన్న ప్రతి ఎస్సీ ఎస్టీ సోదరులు ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. ముస్లిం వీధిలో డ్రైనేజీ సమస్యతో పాటు మిగతాగా ఉన్న వివిధ సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని స్థానిక ప్రజానీకానికి హామీ ఇచ్చారు. అలాగే అనేక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విసు పూజ



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 (వార్త):** అయ్యప్ప ఆలయం లో మంగళ వారం (విషు పండుగ)... మేష (పౌణా) సంక్రమాణం ఘనంగా నిర్వహించారు. నారాయణ గురు స్వామి, దుర్గా గురుస్వామి దివ్య ఆశీస్సులతో అయ్యప్ప స్వామి పంచాయతన దేవాలయంలో పంచామృతాలతో అభిషేకం పూజ కార్యక్రమాలు దుర్గా గురుస్వామి ప్రియ శిష్యుడు ఆశి కృష్ణ గురు స్వామి. రాజ్యలక్ష్మి దంపతులు జరిపించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మణి గురుస్వామి, ఆశి మంగరాజు స్వామి, గిన్ని త్రినాధ్ స్వామి, అజయ్ స్వామి, గణేష్ స్వామి (పూజారి), ఆలయ అర్చకుడు జగదీష్ స్వామి పాల్గొన్నారు.

## 19న ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృత సమావేశం

**శ్రీకాకుళం ప్రత్యేక ప్రతినిధి, ఏప్రిల్ 14 (వార్త):** సంస్థాగత నిర్మాణం, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, శ్రీకాకుళం జిల్లా శాఖ విస్తృత సమావేశం, ఈనెల 19న ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ లో జరుగుతుందని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ జగదీష్, సనపల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఐజేయు సెక్రటరీ జనరల్ డి.సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు హాజరవుతారని వారు తెలిపారు. యూనియన్, అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు, ముఖ్య ఆహ్వానితులు తప్పక హాజరు కావాలని వారు కోరారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్



**మందస, ఏప్రిల్ 14(వార్త):** దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని తెలుగుదేశం నాయకులు అన్నారు. మందస పట్టణంలోని టీడీపీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అధ్యక్షతన భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటు పడిన మహానేత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా జరిగింది. మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దుర్యోధనతో పాటు దాసరి తాతారావు, కొర్ల కన్నారావు, ముంజేటి చంద్రశేఖర్, నవీన్ యాదవ్, రట్టి లింగరాజు, మంగళ పాత్రో, డుంకురు తిరుపతి, గార కృష్ణారావు, యాజక జగదీష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజానికి కృషి చేయాలి



**సరుబుజ్జిలి, ఏప్రిల్ 14(వార్త):** కుల రహిత సమాజం నిర్మించడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని ఎస్సై బి.హైమావతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సరుబుజ్జిలి జంక్షన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి హరిబాబు ఎంపీటీసీ ప్రతినిధి ఇల్లాకుల సూర్యప్రకాష్, ఎ.గౌరీనాయుడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవిందరావు, టీడీపీ తెలుగు యువత అధ్యక్షుడు దవల సింహాచలం, దళిత నాయకులు రావాడ వెంకట్రావు, ఎడ్ల ఈశ్వరరావు, సాకేటి అసిరినాయుడు. మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇల్లాకుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళి



**మందస, ఏప్రిల్ 14(వార్త):** సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జరిగాయి. సిపిఎం, వివిధ సంఘాల ఆధ్వర్యంలో మందస బస్టాండ్ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.కేశవరావు, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కాళిదాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని, బడుగు బలహీనుల వర్గాలపై అత్యాచారాలు, దాడులను చేస్తున్న వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, బ్యాక్ లాక్ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని, కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేసి లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలని, దాని ద్వారా అంబేద్కర్ ఆశయాలను కొనసాగించినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి దేవేంద్ర, ఆర్.దిలీప్ కుమార్. సిఐటియు నాయకులు చిన్ని, అప్పన్న, ఎస్.వల్లభరావు, కొర్రాయి కృష్ణారావు, యన్.లచ్చయ్య, తలగాని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


## కొత్తపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**మందస, ఏప్రిల్ 14(వార్త):** కొత్తపల్లిలో డా బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక ఉన్నత పాఠశాల, ఎస్సి వీధిలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కొత్తబిల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు గవ్వ భీమారావు, ఉపాధ్యాయులు ఆనల. అప్పారావు, మజ్జి చిత్రసేను, దుంపల మోహనరావు, స్థానిక పెద్దలు బి.పురుషోత్తం, పి.ప్రకాశరావు, ఆర్.చిరంజీవులు, న్యాయవాది ఆర్.హేమకుమార్, టి.గోపి, టి.జగదీష్, పి.అభిరాం,అంగన్వాడీ ఆయా తెప్ప జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేడ్కర్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 14(వార్త):** ప్రపంచ మేధావుల్లో నాడు.. నేడు.. భవిష్యత్తులో అంబేద్కర్ అగ్రగణ్యులు అని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో .. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు...డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివారని .. కొందరివారు కారని ఈ విషయాన్ని అందరూ అర్థం చేసుకోవాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లా ఉద్యానశాఖ అధికారి రత్నాల వెంకట వర ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ అని భారతదేశంలో ఉన్న తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసి కుటుంబాన్ని పిల్లలను త్యాగం చేసి ప్రపంచ మేధావుగా ఎదిగి భారత రాజ్యాంగాన్ని రాసి స్థాయికి వచ్చినటువంటి వ్యక్తిని మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాకర్ స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్స్ గేదెల ఇందిరా ప్రసాద్.. గుడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ అంబేడ్కర్ ఒక కులానికి.. ఒక ప్రాంతానికి నాయకుడు కాదని, యువత అంతా అర్థం చేసుకుని, అంబేద్కర్ చెప్పిన సిద్ధాంతాలను మనం ఆచరించాలని వారన్నారు. స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశంలో పుట్టకపోతే మన బతుకులు హీనంగా ఉండేవని మరొక్కసారి గుర్తు చేశారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.నారాయణరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరించి చూపాలన్నారు. జర్నలిస్ట్ యూనియన్ నేత నాగేశ్వర ఈశ్వరరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ ప్రపంచ విజ్ఞాన గని అని కొనియాడారు.. కుల నిర్మూలన అంబేద్కర్ స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు ప్రముఖులు అభిప్రాయ పడ్డారు.. ఈ సందర్భంగా అంబేద్కర్ తాత్వికత.. ఆయన వ్యక్తిత్వంపై విస్తృతంగా సదస్సులు.. సభలు ఏర్పాటు చేసి నేటి తరం యువతకు తెలియజేయాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మిస్క కృష్ణయ్య అన్నారు. ఈ




సందర్భంగా అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో అమలు చేస్తున్న పలువురు సీనియర్ దళిత సంఘాల నేతలు బోసు మన్మధ మాదిగ, డాక్టర్ గంజి ఎజ్రా, అర్జీ కోటి, వై.చలపతిరావు, డి.గణేష్, నగిరి ఉపేంద్రరావు, వై. మోహన రావు, డాక్టర్ జి.నారాయణరావు, గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడును స్టార్ వాకర్స్ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ ఉమా మహేశ్వర రావు, గేదెల లక్ష్మి, వై.మోహన్, గోలీ సంతోష్, వాసంతి, స్రవంతి, గుడ్ల జగ్గారావు, జి.వాసుదేవరావు, గుడ్ల గోపాలరావు, సుగంధం సంజీవరావు, గద్దిబోయిన కృష్ణ, బాక్సింగ్ కోచ్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు. అంతకన్నా ముందు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అంకితభావంతో అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

**పలాస, ఏప్రిల్ 14 (వార్త):** అయ్యప్ప స్వామి జన్మదినం ధనుర్మాస పౌర్ణమి లేదా ఉత్తరా ఫల్గుణి నక్షత్రానికి సంబంధించి జరుగుతుంది. 2026లో ఏప్రిల్ 1 (బుధవారం)న జయంతి ఘనంగా కాశీబుగ్గ పరిధి పద్మనాభపురం శ్రీ దత్త అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో మంగళవారం శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలులో ఉదయం స్వామివారి పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం ఆలయ వ్యవస్థాపకులు శ్రీ రామానంద స్వామి, సన్నిదాన గురుస్వాములు పార్వతీశం గురుస్వామి, కొండే నరసింహు గురుస్వామి, మాధవ్ గురుస్వామీ,శివకుమార్, డొక్కరి దిలీప్ కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి జన్మదిన వేడుకలు సన్నిధాన స్వాములు, దాతలు, భక్తులు అందరూ సహకారంతో ఈ యొక్క కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. గణపతి హోమం, నవకల్ప అభిషేకం, మహా హారతి నిర్వహణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, ఆర్కెస్ట్రా బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని మధుర గానాలతో ఆలపించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యంగా విరాళాలు ఇచ్చినటువంటి దాతలు



పేరుపేరునా ప్రతి ఒక్కరికి, సహకరించిన సన్నిధాన స్వాములకు, అయ్యప్ప భక్తులకు హృదయపూర్వకంగా ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామానంద స్వామి గురుస్వాములు, పార్వతీశం,కొండే నరసింహులు, మాధవ్, రెళ్ళ దానయ్య, శివకుమార్, డొక్కరి దిలీప్ కుమార్ యాదవ్, చిట్టిబాబు, దుంప చందన్, కారుణ్య గోపాల్, డొక్కరి అజయ్ కుమార్ యాదవ్, సార దేవ, జాన్,వెంకట్, డొంక గాంధీ, కుమార్, సింహాచలం, రాము స్వామి, పాపారావు,భీమ్రాజు తదితరులు సహకారంతో అయ్యప్పస్వామి జన్మదిన కార్యక్రమ వేడుకలు దిగ్విజయంగా నిర్వహించారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన శిరీష



**పలాస, ఏప్రిల్ 14(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల భాగంగా మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి సైనికులు ఎలా రక్షణగా ఉంటారో, సమాజంలో అగ్నిమాపక సిబ్బంది కూడా అంతే కీలక పాత్ర పోషిస్తూ ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడుతున్నారని కొనియాడారు. సైనికులు దేశ సరిహద్దులను, భూభాగాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని, సమాజంలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలు, విపత్తుల సమయంలో ప్రజలను, ఆస్తులను కాపాడతారని చెప్పారు. సైనికుల రక్షణ పాత్రసైనికులు భారత సైనిక దళంలో భాగంగా దేశ సరిహద్దుల్లో 24 గంటల పర్యవేక్షణ చేస్తూ, శత్రు దాడుల నుంచి దేశాన్ని రక్షిస్తారని, వారు యుద్ధాలు, అంతర్గత భద్రతా సమస్యల్లో ప్రాణాలు అర్పించి శాంతి, భద్రతను కాపాడతారని వివరించారు. అగ్నిమాపక సిబ్బంది వరదలు, తుఫానుల వంటి విపత్తుల్లో కూడా సహాయం అందిస్తారన్నారు. అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల సమయంలో ప్రమాదాలు జరిగినా లోపలికి వెళ్లి ప్రజలను రక్షిస్తారని, వారు వరదలు, రోడ్డు ప్రమాదాలు, వైద్య అత్యవసరాల్లో అత్యవసర సేవలు అందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆధునిక పరికరాలు, శిక్షణతో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గిస్తారని చెప్పారు. అనంతరం అగ్నిమాపక వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలే జగనన్న ఆశయాలు



**పలాస, ఏప్రిల్ 14(వార్త):** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనుసరణీయమని వైయస్ఆర్సీపీ పలాస నేతలు, జిల్లా ఉపాధ్యక్షులు పైల చిట్టిబాబు, బమ్మిడి దుర్యోధనరావు, శిష్టు గోపిలు పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం సందర్భంగా మంగళవారం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ నేతలు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశం, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగా ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా విరాజిల్లుతున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఆలోచన విధానమే మన దేశాన్ని ప్రపంచ దేశాలలోనే ఒక భిన్నమైన దేశంగా నిలబెట్టిందని అభిప్రాయపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి.. అంబేద్కర్ ఆలోచనలనే తన ఆశయాలుగా మలుచుకొని ఆయన కలలుగన్న సమానత్వ సమాజ స్థాపన దిశగా ముందుకు సాగాలి అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బడుగు బలహీన వర్గాలతో పాటు అనేక చిన్నచిన్న సామాజిక వర్గాల వారికి రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారని వారు గుర్తు చేశారు. ఒక విధంగా సామాజిక న్యాయం వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పాలనలోనే జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలపై దాడులు చేస్తూ, వాళ్లను అన్ని విధాలుగా ఇబ్బందులు పాలు చేస్తూ, అణచివేసే కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. ఒక విధంగా మన రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుందని, కేవలం రెండేళ్ల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడంతో పాటు పరిపాలనలో పూర్తిగా విఫలం అయిందని, ప్రజలు మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని పట్టం కట్టేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మీసాల సురేష్, ఆర్ట్ లక్ష్మణ్, మోహన్ రావు, పలువురు వైసిపి నేతలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## భారత దిక్సూచి అంబేద్కర్



**మందస, ఏప్రిల్ 14(వార్త):** పెన్సనర్ల సంఘం ఆధ్వర్యంలో మందసలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఆ సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాధరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ పేద, ధనిక కుల, మత, భేదాలు లేకుండా అంతా సమాజానికి ఉపయోగపడే విధంగా భారత రాజ్యాంగాన్ని 2సంవత్సరముల 11 నెలల కృషితో రాజ్యాంగాన్ని జాతికి అంకితం చేశారన్నారు. సమాజ శ్రేయస్సుకు పేద దళితుడైన పరకముగా ఉపయోగపడతారో ఆచరణలోచూపించారన్నారు. నేటితరం ముఖ్యంగా ధనికులందరూ సంపాదనే కాకుండా పేదల అభ్యున్నతికి, దేశ అభివృద్ధికి ఆయన చూపిన మార్గము ఎంచుకోవాలన్నారు. అధికారము వచ్చినవారు పేదలను విస్మరించకూడదని ఆనాడే తెలిపారన్నారు. అంబేద్కర్ ఆశయాలను నేరవేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో అధ్యక్షుడు అంపోలు త్రినాధరావు, కార్యదర్శి, వాయిలపల్లి నారాయణరావు, కోశాధికారి నవీన్ చంద్ర, ఎక్జిక్యూటివ్ మెంబర్ దువ్వ రామా రావు, సుభాష్ పాణిగ్రహి, కేశవయ్య, సి.హెచ్.మోహనరావు, బి.దుర్యోధన, ఎన్.రాధాకృష్ణ, సింహచల మల్లికో, యుఎం దాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో అంబేడ్కర్ కృషి స్ఫూర్తి




**జి.సిగడాం, ఏప్రిల్ 14(వార్త):** డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నాగువలస గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జి.సిగడాం పీఏసీఎస్ డైరెక్టర్ పడాల అప్పన్న, పూలమాలు వేసి మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబా సాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు.దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిగడాపు గోవిందరావు, పెంట గ్రామ టిడిపి సీనియర్ నాయకులు మక్క నారాయణరావు, సీమల శ్రీనివాసరావు, సూర్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేకాధికారుల నియామకం

**జి.సిగడాం, ఏప్రిల్ 14(వార్త):** మండలంలోని 31 గ్రామ పంచాయతీల సర్పంచులు పదవీ కాలం ఈనెల 2తో పూర్తవ్వడంతో, పంచాయతీ లకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీవో గుంటముక్కల రామకృష్ణారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాంద్రంగి, ఆనందపురం, ధవళపేట, సంతవురిటి గ్రామ పంచాయతీలకు తహసీల్దార్ మహాదేవు సరిత, పెంట, నాగులవలస, సీతంపేట, మద్రివలస, ఎస్పీఆర్ పురం, ఎస్.భీమవరం పంచాయతీలకు మండల పంచాయతీరాజ్ ఏఈఈ కూన లతశ్రీ, గొబ్బూరు జాడ, జగన్నాథవలస, వెలగాడ, నడిమివలస పంచాయతీలకు మండల పశు వైద్యాధికారి ఉప్పాడ సుమన్, డీఆర్ వలస, ముషినివలస, పున్నాం. జి.సిగడాం. గ్రామ పంచాయతీలకు ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ యు.కుసుమ, మెట్టవలస, నిద్దాం, పాలఖండ్యాం, టీడీవలస గ్రామ పంచాయతీలకు మండల వ్యవసాయ శాఖ అధికారి బెండి బాజ్జీ, దేవరవలస, చెట్టుపొ దిలాం, కప్పరాం, మధుపాం గ్రామ పంచాయతీ లకు ఎంపీడీవో గుంటముక్కల రామకృష్ణారావు, వెంకయ్యపేట, బాతువ, ఎందువ, గెడ్డకంచరాం గ్రామ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో పీవీ మురళీలను నియమించారన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 15 (వార్త):** అగ్నిమాపక వారోత్సవాల్లో మొదటి రోజు భాగంగా మంగళవారం కేంద్ర ఆవరణలో అగ్నిమాపక అమరవీరులకు గుర్తు చేసుకుని స్మృతిస్మారక పరేడ్ నిర్వహించారు.కేంద్ర ఆవరణలో స్మూతిస్మారక స్థూపము ఏర్పరిచి ఆయా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం ఘటించి, నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ రామనాయుడు , పి.రామభద్రరావు, సిహెచ్ విజయ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# నరసన్నపేట పంచాయతీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- గ్రామసభలో స్పెషలాఫీసర్ హామీ**

**నరసన్నపేట, ఏప్రిల్ 14 (వార్త):** నరసన్నపేట పంచాయతీ అభివృద్ధికి స్థానిక అధికారులు కట్టుబడి ఉన్నారని స్పెషల్ ఆఫీసర్ కె.వి. ప్రసాదరావు తెలిపారు. మంగళవారం నరసన్నపేట గాంధీ కళా మండపంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పంచాయతీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అమలు దశలోకి తీసుకువచ్చామని వివరించారు. ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.



# రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ సేవలు అపారం



**-ఎమ్మెల్యే కూన రవికుమార్**

**-రామచంద్రాపురంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**

**ఆమదాలవలస, ఏప్రిల్ 14(వార్త):** రామచంద్రపురం పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఘనంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆముదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి రవికుమార్ పుష్పమాలలర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలోనే నేటి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి వర్గానికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్య, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలపై యువత దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అమోఘం



**పలాస, ఏప్రిల్ 14(వార్త):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అమోఘమని పలాస మండల రూరల్ నాయకులు అన్నారు. పలాస నియోజకవర్గం బంటు కొత్తూరు పంచాయతీ నారాయణపురం గ్రామంలో ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎక్స్ ఆర్మీ నిమ్మన గోపాల్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలాస మండలం అధ్యక్షుడు రాష్ట్ర అగ్నికుల క్షత్రియుల రాష్ట్ర డైరెక్టర్ కుత్తుము లక్ష్మణరావు, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్ నాయుడు, శ్రీకాకుళం జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వడ్డీ యాదగిరి, పలాస మండలం పి ఎస్ ఎస్ ఏ డైరెక్టర్ రఘుపాత్ర సుదర్శన్ రావు, లక్ష్మీపురం పంచాయతీ నీటి సంఘ అధ్యక్షులు శిష్టి. మురళి పలాస మండలం యూనిట్ కో కన్వీనర్ ఆళ్ల కృష్ణారావు, బ్రాహ్మణతర్ల గ్రామ అధ్యక్షుడు బమ్మిడి ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు రుషికేశ్ మాస్టారు, వల్లభ నారాయణ, సురేంద్ర, బెండి నీలకంఠం , దిలీప్ కోదండ, తెలుగుదేశం పార్టీ నాయకులు అంబటి లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపాధి హామీ శ్రామికులు, మహిళలు, వృద్ధులు యువకులు తదితరులు యొక్క కార్యక్రమాలు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలతో ఘనమైన నివాళులర్పించారు. జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ నినాదాలతో హోరుతించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**సోంపేట, ఏప్రిల్ 14(వార్త):** అమరవీరుల స్మరణతో సోంపేటలో అగ్నిమాపక వారోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. అగ్నిమాపక శాఖ స్థానిక ఎస్సై సూర్య ఆధ్వర్యంలో ముందుగా అమరవీరులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం సూర్యరావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో ధైర్య సాహసాలతో విధుల్లో అంకితమై అనూహ్యమైన పరిస్థితుల్లో ప్రాణ త్యాగాలు చేసిన తోటి ఉద్యోగుల సేవలు ఈ సమాజం ఎన్నటికీ మర్చిపోలేదని అన్నారు. అటువంటి త్యాగమూర్తులకు అగ్నిమాపక శాఖ అనునిత్యం గౌరవిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో స్మృతిస్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ రామ నాయుడు, పి రామభద్రరావు సిహెచ్ విజయ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## సారవకోటలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**సారవకోట, ఏప్రిల్ 14(వార్త):** సారవకోట మండల పరిషత్ ఆవరణలో మండల దళిత సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి లోకనాథం మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే బద్రి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు అంబేద్కర్ సేవలను స్మరించారు.

## నియోజకవర్గ అభివృద్ధి దిశగా కీలక చర్యలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 (వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సహాయకులు మధుసూదన్ ను జనసేన పార్టీ ఇచ్ఛాపురం నియోజకవర్గ నాయకులు దాసరి రాజు మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గంలోని అత్యవసర ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమగ్ర వినతిపత్రం సమర్పించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో అభివృద్ధి వేగవంతం చేయడం, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే విధంగా శాశ్వత పరిష్కారాలు సాధించడం లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. రహదారి అభివృద్ధి జాతీయ రహదారి నుండి రాజాపురం వరకు,జాతీయ రహదారి నుండి లండపుట్టుగా -- కమలాయపుట్టుగా మీదుగా బలరాంపురం వరకు ఉన్న ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉందని, ఈ మార్గం అభివృద్ధి అత్యవసరమని తెలియజేశారు. దీనిపై స్పందించిన మధుసూదన్ , త్వరితగతిన పరిపాలన అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని స్మశాన వాటికలకు కనీస మౌలిక వసతులు కల్పించడం అత్యంత అవసరమని వివరించగా, ఈ అంశాన్ని ఉప ముఖ్యమంత్రివర్యులు ప్రాధాన్యత అంశంగా తీసుకొని అమలు చేస్తారని తెలియజేశారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందేలా జల్ జీవన్ మిషన్ పనులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరగా, ఈ అంశంపై మధుసూదన్ గారు వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు ప్రారంభించారు. సోంపేట పట్టణంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని వివరించగా, దీనిని ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు.



## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం



**పలాస, ఏప్రిల్ 14 (వార్త):** భారతరత్న, అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని దళిత సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నవ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మీసాల సురేష్ బాబు, శ్రీకాకుళం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిలు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి, బస్టాండ్ ఏరియాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి పూలమాలలు వేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చీకట్లో మగ్గుతున్న అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అ అణగారిన వారిలో చదివే ముఖ్యం ఆయుధం ప్రబోధ చేసిన సమానత్వాన్ని తీసుకు వచ్చిన భారత జాతి ముద్దుబిడ్డ అన్నారు. ఈ కార్యక్రమంలో బోనేల రవికుమార్, వాయలపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై సమష్టి కృషి అవసరం



**సారవకోట, ఏప్రిల్ 14(వార్త):** సారవకోట మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచేందుకు అధికారులు, ప్రజలు కలిసికట్టుగా కృషి చేయాలని ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల్లో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అధికారులు మాత్రమే కాకుండా గ్రామస్థులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తేనే స్వచ్ఛ గ్రామాల లక్ష్యం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటించడం, చెత్తను సరైన విధంగా నిర్వహించడం వంటి విషయాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొని పారిశుద్ధ్యంపై చర్చించారు.

## బాల్య వివాహాలపై అప్రమత్తత



**జలుమూరు, ఏప్రిల్ 14 (వార్త):** బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చురుకుగా ముందుకు రావాలని టెక్కలి డివిజన్ శక్తి టీంకు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం. గిరిధర్ సూచించారు. మంగళవారం జలుమూరు బీసీ హాస్టల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు వివరించారు. మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని, వాటి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ద్విచక్రవాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే అది నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని శక్తి యాప్, మహిళల భద్రతపై అవగాహన పొందారు. బాల్య వివాహాల నివారణతో పాటు మహిళల భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా సమాజంలో సురక్షిత వాతావరణం నెలకొల్పవచ్చని అధికారులు సూచించారు.

## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

**సోంపేట, ఏప్రిల్ 14(వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు పేర్కొన్నారు. బారువ గ్రామంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఒక విజ్ఞాన గని అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆణింగి భాస్కరరావు పుత్తుమ సుజాత సంఘాలు భోగేశ్వరి యజ్జల కృష్ణారావు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శం... లక్ష్మీనారాయణ జీవితం



**సోంపేట, ఏప్రిల్ 14(వార్త):** పలాస పురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన దుద్ది లక్ష్మీనారాయణ జీవితం ఎంతోమందికి ఆదర్శవంతమని వక్తలు కొనియాడారు. ఆయన సంస్మరణ సభ మంగళవారం గ్రామంలో నిర్వహించారు. అనేకమంది వక్తలు మాట్లాడుతూ లక్ష్మీనారాయణ చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగిగా నిరంతరం నిజాయితీతో పనిచేసి అనంతరం గ్రామాభివృద్ధికి విశేషమైన కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామం అభివృద్ధికి,వ్యక్తి అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదపడుతుందని గ్రామంలో విద్యార్థుల అభివృద్ధికి పెద్దపీట వేశారు. గ్రామంలో మద్యం విక్రయాలు జరగకుండా పూర్తిగా అడ్డుకోవడంలో లక్ష్మీనారాయణ ఎనలేని పాత్ర పోషించారు. గ్రామంలో కక్షలు కార్పణ్యాలు లేకుండా ప్రశాంత జీవనం పొందేందుకు అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటులో ఎంతో తోడ్పాటునందించారు. అలాగే దత్తాత్రేయ స్వామి ఆలయం,ఈశ్వరుని ఆలయం, చింతామణి అమ్మవారి ఆలయం నిర్మాణంలో ఆయన పాత్ర ఎనలేనిదని వక్తలు కొనియాడారు. నిరంతరం ప్రత్యక్షంగా పరోక్షంగా ఇతరులకు సహాయం చేయడమే ఆయన నైజం అని,ఆయన నుంచి ప్రతి ఒక్కరు ఎంతో నేర్చుకోవాలని అన్నారు. మాజీ సర్పంచ్ తడక జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు విశ్రాంత ఉద్యోగులు దుద్ది కృష్ణమూర్తి, బల్ల బాబురావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, బుద్ధి వీర్రాజు, రామ్మోహన్ పాత్రో, అభిమన్యు పాణిగ్రాహి, కూర్మనాథ పాణిగ్రాహి, దుద్ది ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# మహా మేధావి డాక్టర్ అంబేద్కర్

**జడ్పీ చైర్ పర్సన్ విజయ**



**కంచిలి, ఏప్రిల్ 14(వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహా మేధావి, ప్రపంచానికి ఒక దిక్సూచి అని జిల్లా పరిషత్ చైర్పర్సన్ పీరియా విజయ పేర్కొన్నారు.

కంచిలి మండల కేంద్రంలో మాజీ ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబురావు ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విజయతోపాటు ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు ఎంఈఓ ఎస్ ప్రసాదరావు చిట్టిబాబు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఘనంగా అంబేద్కర్ కు నివాళు లర్పించారు.

# భోజన కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలి



**పలాస, ఏప్రిల్ 14 (వార్త):** మధ్యాహ్న భోజనం పథకంలో స్మార్ట్ కిచెన్ ల ప్రతిపాధన రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి, యూనియన్ అధ్యక్షులు పి భూదేవి డిమాండ్ చేశారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఉపాది భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ కిచెన్ ప్రతిపాధనరద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 20 రూపాయలకు పెంచాలని, వంట నిర్వహణకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, ఐడెంటీ కార్డులు, యూనిఫారం ఇవ్వాలని కోరారు. పథకం ప్రారంభంలో జీతం లేకపోయినా శ్రమకోర్చి అప్పులు చేసి నడిపిస్తే ఇప్పుడు ఈ కొత్త విధానం వల్ల కార్మికులకు ఉపాది లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటకే నడుపుతున్న కేంద్రీకృత వంట శాలలలో కార్మికుల కంటే మెరుగ్గా ఏమి లేదని, అలాంటప్పుడు ఈ విధానాలు ఎందుకని అడిగారు.ఇప్పుడికైనా ఈ విధానాన్ని విరమించి మధ్యాహ్నం భోజన పథకం బలోపేతం చేయాలని కోరారు. దీని పై గౌతు శిరీష సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య కాబట్టి అందరూ శాసన సభ్యులు తోపాటు తనవంతు కృషి చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వై మణమ్మ, బి శశిరేఖ కె మహాలక్ష్మి, కె. తులసి, జి పుణ్యావతి,యన్ అరుణ, ఆర్ సరస్వతి,పి సావిత్రి , కె పెద్దింటమ్మ,తదితరులుతో పాటు మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతాల భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



**పోలాకి, ఏప్రిల్ 14 (వార్త):** పోలాకి మండల తీర ప్రాంత గ్రామాల్లో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కృషి ముమ్మరం చేశారు. 'ఫారెస్ట్ ల్యాండ్'గా నమోదైన భూముల సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి సమస్య తీవ్రతను వివరించారు. గుప్పడపేట, గుల్లవానిపేట, కొత్తరేవు, కొవిరిపేట, చిన్న కొవిరిపేట, కంబాలవానిపేట, రాజారాంపురం వంటి గ్రామాలు అటవీ భూములుగా నమోదవడం వల్ల ఇళ్ల నిర్మాణం, పాఠశాలలు, ఆట స్థలాలు, స్మశాన వాటికలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అనంతరం జాయింట్ కలెక్టర్ సమక్షంలో రెవెన్యూ, అటవీ శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ భూమిగా ఉన్న ఈ గ్రామాలను 'గ్రామ కంఠం'గా గుర్తిస్తూ రికార్డులను సవరించాలని ఎమ్మెల్యే సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలు, మౌలిక సదుపాయాల పనులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. "దశాబ్దాలుగా తీర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఈ భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే నా లక్ష్యం. గ్రామాలను ఫారెస్ట్ పరిధి నుంచి తొలగించి గ్రామ కంఠాలుగా మార్చడం ద్వారా ప్రజలకు పూర్తి హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్‌కు పరామర్శ

## -దాసునాయుడు మానవీయ స్పందన

**పోలాకి, ఏప్రిల్ 14 (వార్త):** బెలమర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కర్రన్న ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆయనను జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు పరామర్శించారు.

ఈ సందర్భంగా కర్రన్న ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయనకు ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బెవార సింహాద్రి, చింతు మాధవరావు, బెవార అప్పారావు, బుడ్డ మోహనరావు, చింతు సత్యనారాయణ, చింతు గణపతిరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాలిన ప్రసాద్, సీనియర్ నాయకులు లావన్న తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధాలతో ప్రజలపై భారం పెరుగుతోంది




**నరసన్నపేట, ఏప్రిల్ 14 (వార్త):** ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధ పరిస్థితులు ప్రజలపై ఆర్థిక, సామాజిక భారం మోపుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగ ప్రభాకర్ అన్నారు. మంగళవారం నరసన్నపేటలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమిలో లేని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దాడులు నిర్వహిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందని ఆయన విమర్శించారు. ఈ విధమైన చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో ప్రధానమంత్రి మౌనం వహించడం సరైంది కాదని ప్రశ్నించారు. అంతర్జాతీయ స్థాయిలో శాంతి నెలకొల్పేందుకు భారతదేశం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. యుద్ధ పరిస్థితుల ప్రభావం ప్రజలపై పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి అవలంబించాలని సీపీఐ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆడబిడ్డల విద్యకు సువర్ణావకాశం

### - కస్తూరిబా విద్యాలయాల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

**జలుమూరు, ఏప్రిల్ 14 (వార్త):** ఒక అమ్మాయి చదువుకుంటే కుటుంబం మొత్తం వెలుగుతుందనే ఆశయంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు మరో కీలక అవకాశాన్ని అందిస్తున్నాయి. 2026--27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల దరఖాస్తు గడువును ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాలు పొందే విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మారుమూల ప్రాంతాల్లోని బాలికల అభ్యర్థన మేరకు ఈ గడువు పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యశోద మాట్లాడుతూ, "ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఆడపిల్ల చదువు ఆగిపోకూడదు. కస్తూరిబా విద్యాలయం కేవలం పాఠశాల మాత్రమే కాదు, అది విద్యార్థినులకు ఒక సురక్షితమైన ఇల్లు. ఇక్కడ నాణ్యమైన విద్యతో పాటు భద్రత, ఆత్మగౌరవానికి పెద్దపీట వేస్తాం" అని పేర్కొన్నారు. అలాగే పేద, అనాథ, చదువు మానేసిన బాలికలకు ఉచిత వసతి, పౌష్టికాహారం, నాణ్యమైన బోధనతో పాటు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా, ఆన్లైన్ ద్వారా లేదా నేరుగా పాఠశాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**పోలాకి, ఏప్రిల్ 14 (వార్త):** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పోలాకి మండలంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పోలాకి హాస్పిటల్ జంక్షన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, దేశ ప్రజల సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. మనిషిని మనిషిగా గౌరవించే కుల రహిత సమాజ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడుతూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డోల జగన్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, క్లస్టర్ ఇంచార్జ్ సూరపు నారాయణ దాసు, రాష్ట్ర మాజీ కార్యదర్శి కిల్లి వేణుగోపాలస్వామి, జిల్లా టీడీపీ కార్యదర్శి యాగాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పోలాకి, ఏప్రిల్ 14 (వార్త):** పేద, బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పోలాకి ప్రాంతంలో ఘనంగా నివాళులర్పించారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పోలాకి హాస్పిటల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించారు. భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని కొనియాడారు. అంటరానితనం నిర్మూలన కోసం ఆయన సాగించిన పోరాటం, అక్షరాన్ని ఆయుధంగా మార్చి సామాజిక న్యాయం కోసం చేసిన కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని తెలిపారు. అలాగే బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సమానత్వానికి అంబేద్కర్ ఆశయాలే మార్గం

**నరసన్నపేట, ఏప్రిల్ 14 (వార్త):** దేశానికి దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నరసన్నపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. లక్ష్మీ ట్యాక్స్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన సేవలను స్మరించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన అంబేద్కర్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించిన మహానుభావుడని కొనియాడారు. కుల వివక్ష, మూఢనమ్మకాలపై పోరాడుతూ సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి జీవితాన్ని అంకితం చేసిన మహామేధావి అంబేద్కర్ అని పేర్కొన్నారు. ప్రతి పౌరునికి సమాన హక్కులు, సామాజిక న్యాయం అందించాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దళిత సంఘాల ప్రతినిధులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నగిరికటకం గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నా




**జలుమూరు, ఏప్రిల్ 14 (వార్త):** నగిరికటకం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి, మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పిస్తామని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. నగిరికటకంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమస్యలు లేని గ్రామంగా నగిరికటకాన్ని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే పలు వీధుల్లో సీసీ రహదారుల నిర్మాణం పూర్తి చేశామని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించిన ఆయన, దీనిని శాశ్వతంగా పరిష్కరించి ప్రతి ఇంటికి కొళాయి నీరు అందించే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూగర్భ జలాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామ పరిశుభ్రతపై అందరూ దృష్టి పెట్టాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేనని ఆయన అన్నారు. గత పాలకులపై విమర్శలు గుప్పించారు. అనంతరం విధి నిర్వహణలో మృతి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కూరమాన తవిటయ్య కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ స్థాయిల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయదుర్గానగర్‌కు సౌకర్యాలు కల్పించండి

**సోంపేట, ఏప్రిల్ 14(వార్త):** సోంపేట మేజర్ పంచాయతీలో విజయ దుర్గా నగర్ కు మౌలిక సదుపాయాలు కల్పించాలని మంగళవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో కోళ్ల బాబురావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వీధిలో కొద్ది దూరం మాత్రమే రోడ్డు నిర్మాణం చేపట్టారని మిగతా నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. అలాగే దగ్గర్లో ట్రాన్స్ఫార్మర్ లేక విజయ్ దుర్గ నగర్ వాసులు లో వోల్టేజీ సమస్య ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే ఇంటింటా కొళాయి పథకం ఇప్పటికీ విజయ్ దుర్గా నగర్ కు ఏర్పాటు చేయలేదని వాపోయారు. వీధి నుంచి కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ సత్వరమే ఈ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారు. ఇవే సమస్యలపై మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కోళ్ల బాబురావు, శ్రీధర్ సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# జేసీఐ ఆధ్వర్యంలో 'బీట్ ది హీట్'



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 (వార్త):** జేసీఐ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు "బీట్ ది హీట్ 2026" అనే సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించారు. ఈ 60 రోజుల సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం (ఉచిత తాగునీటి పంపిణీ) మజ్జిగ పంపిణీ నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం పొన్న సంక్రమాణం, అంబేద్కర్ జయంతి సందర్భంగా, ప్రజలు అధికంగా రాకపోకలు చేసే వీకేపేట ప్రాంతంలో ప్రారంభించారు. ఈ చలివేంద్రాన్ని వార్డ్ మాజీ కౌన్సిలర్ దిలీప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ షణ్ముక్, సెక్రటరీ సంతోష్ సాహు, శన్ముఖ్ తంగుడు, కాళ్ళ జైదేవ్, ఏఎస్ఐ ధర్మజ్, . పవన్, వజ్రపు అభిలాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అలుదులో కిడ్నీ మహమ్మారి

## -బాధితులను పరామర్శించిన

## జనసేన నేత ప్రవీణ్‌కుమార్



**సారవకోట, ఏప్రిల్ 14(వార్త):** అలుదు గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధులతో పలువురు బాధపడుతూ మరణిస్తున్నారన్న సమాచారం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా హరిజన, రెళ్ళ, నెయ్యాల వీధులకు చెందిన ప్రజలు ఈ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బలగ ప్రవీణ్ కుమార్ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పడంతో పాటు, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిని వ్యక్తిగతంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న నీటి ట్యాంక్‌ను పరిశీలించిన అనంతరం, కలుషిత తాగునీటి కారణంగానే ఈ సమస్యలు తలెత్తి ఉండవచ్చని స్థానికులు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రవీణ్ కుమార్, బాధితులకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలుదు గ్రామంలో తాగునీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, సమస్యపై సమగ్ర విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## నరసన్నపేటలో నేడు అన్న క్యాంటీన్ ప్రారంభం




**నరసన్నపేట, ఏప్రిల్ 14(వార్త):** నరసన్నపేట పట్టణంలో ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటీన్ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు (15-04-2026, బుధవారం) ఉదయం 11:45 గంటలకు ఈ క్యాంటీన్‌ను నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించనున్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలో భాగంగా రూపొందిన అన్నా క్యాంటీన్ పథకం ద్వారా సాధారణ ప్రజలకు తక్కువ ధరలో భోజనం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ప్రతినిధులు, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కత్తిరివానిపేట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

## గిరిబాబురెడ్డికి సేవా రత్న ఉగాది పురస్కారం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 14 (వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బి ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఆర్గనైజేషన్ , మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విశాఖపట్నం డాబాగార్డెన్స్ "ప్రెస్ క్లబ్ " లో పాతిర్ల గిరి బాబు రెడ్డి గకి "సేవా రత్న - ఉగాది పురస్కారం - 2026 అవార్డుని వ్యవస్థాపక అధ్యక్షులు కే. కృష్ణ మూర్తి అందచేశారు. జి.ఎస్. ఫౌండేషన్ అధినేత అనపాన శ్రీరామ్ రెడ్డి కి ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సాయి మహంతి కి, ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ క్లబ్ గుజ్జు జైరాం రెడ్డి కి,సామాజిక కార్యకర్తలుఏం. రాంబాబుకి, తిప్పన దుర్యోధన రెడ్డి కి, ఇచ్ఛాపురం నరేంద్ర సేన సభ్యులుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**పలాస, ఏప్రిల్ 14(వార్త):** సమ సమాజ స్థాపన, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని జనసేన నాయకులు, 31 వ వార్డు జనసేన ఇంచార్జ్ నందిగం ధర్మారావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మంగళవారం పురస్కరించుకుని దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తో జనసేన నాయకులు నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీ నివాళి స్పృహ చాలా గొప్పదని! సమ సమాజ స్థాపన ద్వారా ఆయన చేసిన సామాజిక న్యాయ పోరాటం, భారత రాజ్యాంగ రూపకర్తగా ఆయన అమలు చేసిన సమానత్వ సూత్రాలు దేశంలో మార్పు తీసుకొచ్చాయని వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు దేవ, సంకు శ్రీకాంతు, దీన పాత్రో, బంగారు కేదరు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

**ఆమదాలవలస, ఏప్రిల్ 14(వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ కొనియాడారు. మంగళవారం ఆమదాలవలస పట్టణంలోని బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించే అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని పేర్కొన్నారు. "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు" అనే ఆయన సందేశం ప్రతి తరానికి మార్గదర్శకమని అన్నారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts college wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546